జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



నిజామాబాద్ ఆదివారం 30 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 210 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# ఆగని యూరియా కష్టాలు

## యాప్ తో రైతులు అయోమయం

**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 29**

ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకోసం ఫర్టిలైజర్ పక్కదారి పట్టకుండా ఉండాలన్న ఉద్దేశంతో పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం Framework for fertilizer Sale యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది రైతులు క్యూ లైన్ లో గంటల తరబడి వేచి ఉండకుండా ఉన్న చోటునుండే కావలసిన ఫర్టిలైజర్ ను పొందే సౌలభ్యం కల్పించింది ప్రభుత్వ ఉద్దేశం మంచిదే అయినప్పటికీ... ఫర్టిలైజర్ బుకింగ్ కోసం అందుబాటులోకి వచ్చిన ఈయాప్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు మొబైల్ ద్వారా యాప్ బుకింగ్ చేసే విషయంలో అక్షరాస్యులు సైతం తడబడుతున్నారు ఇక నిరక్షరాస్యుల బాధ వర్ణనాతీతం ప్రధానంగా ఫోన్ సాంకేతికపై సరైన పరిజ్ఞానం లేని సన్న చిన్న కారు రైతులు ఇతరుల సహాయం కోసం ప్రాధేయ పడవలసిన పరిస్థితి ఏర్పడింది చిన్న ఫోన్ లో నుంచి సిమ్ తీసి పెద్ద ఫోన్ లోకి మార్చుకోవాల్సి వస్తోంది అన్ని అవస్థలు పడి బుక్ చేసుకున్నాక దుకాణాల వద్దకు వెళ్లేసరికి అక్కడ సర్వర్ ప్రాబ్లం ఓటిపి ఆలస్యంగా రావడం యాప్ ఓపెన్ కాకపోవడం సిగ్నల్ ప్రాబ్లం వంటి - మిగతా2లో

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



- ఓటీపీలు చెప్పొద్దు.. ఏపీకే యాప్స్ ఓపెన్ చేయొద్దు
- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పనిసరి: డీఎస్పీ మధుసూదన్
- పాల్వంచలో పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం

**పాల్వంచ, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల వినియోగం, సామాజిక రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కామారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ గ్రామంలో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (డీఎస్పీ) శ్రీ మధుసూదన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, యాప్స్ ద్వారా ప్రజలను - మిగతా2లో

# ఎల్లారెడ్డి అభివృద్ధికి మంజూరు చేయాలి

## మంత్రి సీతక్కకు కోరిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**ఎల్లారెడ్డి, ఆగస్టు -29(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను కోరారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే, నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రతిపాదనలను అందజేశారు. అంగన్‌వాడీ భవనాలు, రహదారులు, వంతెనలు, సీడీ వర్కులు, స్పోర్ట్స్ స్టేడియంకు రోడ్డు, గోడౌన్లకు కనెక్టివిటీ రోడ్లు, కొత్త ఎంపీడీఓ కార్యాలయ భవనాల నిర్మాణాలకు సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను పరిశీలించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం, ప్రభుత్వ కార్యాలయాల ఆధునీకరణ, మహిళా-శిశు సంక్షేమ సదుపాయాల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేర్కొన్నారు. మంత్రి సానుకూల స్పందనతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మరింత వేగం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.




రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

# ఎఫ్ఎల్ఎన్ పరీక్షల నిర్వహణపై సీఆర్పీ రాములు పరిశీలన

- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
- సమయపాలనతోనే విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది
- ఇస్రోజీవాడి, గర్గుల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ పరీక్షల పరిశీలన



# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ - మిగతా2లో

# అంగరంగ వైభవంగా కొనసాగిన శ్రీ లక్ష్మీ నరసింహ (పడాల)స్వామి





**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 29** బాల్కొండ మండల కేంద్రంలోని శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా నిజామాబాదు జిల్లా బాల్కొండ లో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ (పడాల)స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే శ్రీ లక్ష్మీ నరసింహ (పడాల)స్వామి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. " యేన లక్ష్మి నర్సింహా సదా బావే స్థాప్యతే పూజ్యతే భృశమ్ × తస్య కార్యం లక్ష్మి నర్సింహా స్వకార్యమివ పశ్యతి "ఎవని చేత లక్ష్మీ నరసింహుడు బావములో స్థాపించబడునో, పూజించబడునో అతని యొక్క పనిని తన పనిగా భావించి నెరవేర్చును.బాల్కొండ లో 118 (2024 నాటికి) సంవత్సరాల క్రితం రాజాచారి అనే వేద బ్రాహ్మ ణుడు ఒక "శాఘా" పెట్టెలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహా లను నెత్తిమీద మోస్తూ హిందూ దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రశీ కాశి నుండి కాలినడకతో బయలుదేరి దేశ సంచారం చేస్తూ అల్లకొండ (బాల్కొండ)కు శ్రావణ మాసం పౌర్ణమి కంటే ముందు రోజు బాల్కొండ లోని వేద బ్రాహ్మ ణులు నివసించే వీధిలోకి వచ్చి "ఉసిరి చెట్టు" నీడలో తలపై ఉన్న విగ్రహాలను దింపి ఆనాటి సంధ్య సమయంలో పూజా నంతరం రాత్రి "ఉసిరి చెట్టు" వట వృక్షం కిందే నిద్రించడంతో రాజాచారి గాఢ నిద్రలో ఉండగా స్వప్నం లో " అల్లకొండ ప్రజానికశీ "ప్లేగు" వ్యాధి తో బాధ పడుతూ ఉన్నారని అల్లకొండ ప్రజల్ని రక్షించడానికి తాను అల్లకొండ పొలిమేరలోని " మూల మలుపు ఉన్న కొండ గుహల్లో "పెద్ద బండ రాయిపై వెలిశానని

కొండ గుహల నుండి ఊర్లోకి నా విగ్రహాలతో "జెండా"తో ఊరే గించాలని,పైగా ఊర్లో ప్రజలు అందరూ నా కొండ చుట్టూ 10 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తే "ప్లేగు" వ్యాధి నుండి ప్రజల్ని రక్షిస్తా నని,ఉసిరి చెట్టు కిందే "శాఘా" పెట్టెలో తెచ్చిన నా విగ్రహాలను ప్రతిష్టించాలని స్వప్నం లో ఆదేశించ టంతో రాజాచారి తనకు శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి స్వప్నంలో వచ్చిన వృతాశీతం అంతయు అల్లకొండ గ్రామ పురోహితులైన శంకరం పంతులు తెలుపగా శ్రవణ పౌర్ణమి రోజే విగ్రహ ప్రతి ష్టాపన చేసారని,ఉసిరి చెట్టు సమీపశీలోనే రాతి కట్టడంతో కోనేరు నిర్మించారు.ఈ కోనేరు లోని నీరు వ్యాధిగ్ర స్తులు సేవిస్తే వ్యాధి నయమౌతుందని,పైగా ఆయు: ఆరోగ్యా లతో ఉంటారని పూర్వ చరిత్ర ఆధారం వల్ల తెలుస్తోంది. ఆ కాలంలో శ్రీ లక్ష్మీనరసింహ విగ్ర హాలు" స్ఫటిక విగ్రహాలుగా "నేటికీ భక్తులకు దర్శనం సౌభా గ్యం కలుగుతుంది. ఈశ్వర ఆరాధనా ఉన్నందున ప్రతి సంవత్సరం పూర్వం నుండి ఇప్పటి వరకు కార్తీక మాసం శుద్ధ సప్తమి నుండి పౌర్ణమి వరకు ప్రార్థన, లింగార్చన లతో పూజలు నిర్వహిస్తారు. అలాగే ప్రతి శ్రావణమాసం నాగ పంచమి నుండి బహుళ దశమి వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు శ్రీ నరసింహ స్వామి కళ్యాణం జరుగుతాయని,శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఉచ్చవ విగ్రహలను బాల్కొండ కు చెందిన శ్రీ సోమక్షత్రియ వంశా నికి చెందిన బ్రాహ్మ రౌతు న్సర్సింగ్ రావు ఆధ్వర్యంలో రిషికేశ్ నుండి తేదీ 15 -07 -2010 న తీసుక రాగ తేదీ 03 -09 -2010, శ్రీలక్ష్మి నర్సింహా స్వామి (పడాల) ఉత్సవ విగ్రహాలను శ్రీ సోమక్షత్రియ (నఖాష్) సంఘము నెత్రుత్వంలో రైల్వే జడ్జి పోలకొండ రాంచేందర్ ద్వార 03-09-2026 న వితరణ చేసారు.భక్తుల కానుకలచేత ఆలయ పున:నిర్మాణం చేస్తూ న్నామని ఆలయం కార్యవర్గం అధ్యక్షులు సళ్ళ గారిగే నరసయ్య, గంగాధర్,పోషన్న,పెద్ద నర్సియ్య తెలియజేసారు.

## మానవతా దృక్పథంతో చేయూత.



**బోధన్: (ప్రజా జ్యోతి)** ఆర్.సి ఇంచార్జ్ చల్లా నాగేశ్వరరావు: బోధన్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా పుట్టినరోజు పురస్కరించుకొని ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామానికి చెందిన దివ్యాంగుడు కొంద్ర కిరణ్ అనే వ్యక్తికి ఐదువేల రూపాయల ఆర్థిక సహకారం శనివారం వారి స్వగృహంలో అందజేయడం జరిగింది. అలాగే ప్రతి నెల ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగుని కుటుంబానికి నెల సరిపడా కిరాణా సరుకులు అందజేస్తామని ఆయేషా ఫాతిమా హామీ ఇచ్చారు. నవీపేట్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆయేషా ఫాతిమా తమ ట్రస్ట్ ద్వారాఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా పుట్టినరోజు జరుపుకోడాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి నర్సింగ్ రావు ,బోధన్ టౌన్ అధ్యక్షులు రవీందర్ యాదవ్ అభంగపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్ గాని వసంత సతీష్ బెల్లాల నర్సింగ్ రావు మంత గంగన్న ,మంత సాయిబాబా, ఈర్నాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్ లో 9వ వార్షిక సర్వసభ్య సమావేశం

మహిళలంతా లక్షాధికారులు కావాలి ఎంపీడీవో.




**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 29** ముప్కాల్ మండల 9వ వార్షిక సర్వసభ్య సమావేశం గౌరవ లక్ష్మీ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో గారు మాట్లాడుతూ ప్రతి మహిళ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం ఆశించిన విధంగా లక్షాధికారులు కావాలని పిలుపునిచ్చారు. చదువు మధ్యలో ఆపేసిన ప్రతి మహిళ ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓపెన్ టెన్త్ , ఓపెన్ ఇంటర్ ద్వారా తమ చదువుకునే లక్ష్యాలను సాధించాలని సూచించారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి స్కూల్ పిల్లలకు సకాలంలో అందించాలని ఏపీఎం శ్యామ్ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి కల్చరల్ కో-ఆర్డినేటర్ అష్ట గంగాధర్, అన్ని గ్రామాలకు సంబంధించిన పదాధికారులు, సీసీలు విక్రమ్ రెడ్డి, నవీన్, శ్రీనిధి మేనేజర్ అనూష, అకౌంటెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిష సమావేశానికి చర్యలు తీసుకోవాలి

గైరాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి.



కోటగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయా శాఖల అధికారులు సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు గైరాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కొన్ని గ్రామాల నుండి ఆయా శాఖ అధికారులపై సర్పంచులు తీవ్రంగా మండిపడ్డారు మంచినీటి సమస్య, ఆరోగ్య సమస్య, విద్యా, వైద్యం, యాదకర్పూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ శిలవస్థకు చేరుకుంటాన్ని సర్పంచ్ గౌస్ తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పనితీరుపై ఎలక్ట్రిసిటీ, సక్రమంగా పనిచేయడం లేదని వీరిపై సర్పంచులు స్పెషల్ ఆఫీసర్ ముందు అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాధానం చెప్పలేక ఇకపై గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించి గ్రామపంచాయతీలో 45 రోజుల కోసం నిర్వహించే గ్రామ సభలో ప్రతి ఒక్క మండలాధికారి కావాలని ఈ సమస్యలు అన్ని గ్రామ సభలో పరిష్కారం అవుతాయని సర్పంచ్ గ్రామ సభను నిర్వహించే రెండు రోజులు ముందు ప్రతి ఒక్క అధికారికి గ్రామసభ ఉందని వారికి తెలియజేయాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఐకెపి సిబ్బంది మాట్లాడుతూ సహాయ సహకార సంఘాలు సకాలంలో రుణాలు కట్టుకుంటే త్వరలో 20 మంది చేస్తామని తెలిపారు పెండింగ్లో ఉన్న గ్రూపులను వెంటనే గ్రూపులో ఉన్న సభ్యులు కలిసి వసూలు చేసుకోవాలన్నారు. అగ్రికల్చర్ రైతులు యూరియా యాప్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని దీనిపై చర్య తీసుకోని రైతులకు న్యాయం చేకూర్చాలని సదా దృష్టికి తీసుకువచ్చారు. మండల సర్వసభ్య సమావేశానికి వచ్చే ప్రతి ఒక్క అధికారి రెండు రోజుల ముందు స్థాన?

## కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో.



**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 29** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలను ఎంపీడీవో బి. రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, పరిశుభ్రత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణంపై కాంట్రాక్టర్ తో చర్చించారు. అలాగే పాఠశాలలో ఇంకుడు గుంతల నిర్మాణం ఆవశ్యకతపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి జీ. వినోద, అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## తూంపల్లి బాగుట్ట హనుమాన్ దేవాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రావణ మాస వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి, 29** సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాగుట్ట హనుమాన్ దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హనుమంతుడికి ప్రత్యేకంగా సింధూర పూజ నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం అన్నసత్రం ఏర్పాటు చేసి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకునితీర్థప్రసాదాలు స్వీకరించారు.శ్రావణ మాసంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా గ్రామంలో భక్తిభావం, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతాయని గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు గోవర్ధన్ గౌడ్, రాజు, రవి అలాగే గ్రామ ప్రజలు మోహన్, ప్రశాంత్, గంగాధర్, భీమయ్య,ప్రవిణ్, దేవిలాల్ మొజీరం,భూమేష్,మురళి, గణేష్,అజేయ్,సన్నీ,తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**సిరికొండ, ప్రజా జ్యోతి 29** సిరికొండ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సహకారంతో సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల సాయిచరణ్ ఉప సర్పంచ్ శోభన్ జీపీవో,సెక్రెటరీ వినీల్ సీనియర్ నాయకులు దేగం సాయన్న, మండల వైస్ ప్రెసిడెంట్ రాము మొట్టల, గ్రామ శాఖ అధ్యక్షులు కోలిప్యాక రాజు రాజేందర్ గౌడ్, దిగంబర్ , గ్రామ శాఖ వైస్ ప్రెసిడెంట్ గంగూలీ, మాజీ సర్పంచ్ చిట్యాల రవిశంకర్ , చాకలి రమేష్, అద్దాల రాజేశ్వర్, స్థానిక వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు రేషన్ డీలర్లు భూషణ్, శ్రీధర్ గార్లు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి సరఫరా




**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 29** బాల్కొండ మండల కేంద్రంలోని వన్నెల్ (బి) గ్రామంలో ప్రతీ ఇంటికీ మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ పూర్తి అయిన సందర్భంగా (హర్ ఘర్ జల్) అనగా "ప్రతీ ఇంటికి నీరు" అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,మిషన్ భగీరథ ఇంట్రా ఏ ఈ ఈ వెంకటేశం,ఆశా వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్,గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మిషన్ భగీరథ నీటిని త్రాగడం వలన ఉపయోగాలు, అలాగే బోర్ నీళ్లు, ఫిల్టర్ నీళ్లు త్రాగడం వలన నష్టాలు గురించి, నీటి పరీక్ష చేసే మైక్రో బయాలజిస్ట్ దినేష్ టి డి ఎస్ పరీక్ష,నీటిలోని లవణాలను బల్బ్ టెస్ట్ ద్వారా అందరికీ చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కూరి వినోద,పంచాయతీ కార్యదర్శి మహేష్, మిషన్ భగీరథ ఏ ఈ ఈ వెంకటేశం నీటి పరీక్ష నిర్వహించే మైక్రో బయాలజిస్ట్ దినేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యావనంది గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

పాల్గొన్న ఎంపీడీవో రఫీ అహ్మద్



**సిరికొండ, ప్రజా జ్యోతి 29** సిరికొండ మండలంలోని న్యావానంది గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దీప నరేందర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫీ అహ్మద్, ఉప సర్పంచ్ గంగాధర్, జి పి ఓ లింబాద్రి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మృతి రాలి కుటుంబానికి పరామార్శ



**కోటగిరి, ఆగస్టు 29 ,ప్రజా జ్యోతి** కోటగిరి మండలం ఎత్తొండ గ్రామ మాజీ సర్పంచ్ అమ్మ గారు మీసల్ వార్ మల్లవ్వ అనారోగ్యం తో మరణించడం జరిగిన విషయం స్థానిక బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బాన్స్ వాడ నియోజకవర్గ బీజేపీ నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ వారి ఇంటికి సుంకిని వెళ్లి వారి కుటుంబానికి పరామర్శించడం వారి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఆగని యూరియా కష్టాలు

**-మొదటిపేజీ తరువాయి**

సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి దీంతో కొందరికి బుకింగ్ చేసిన గడువు ఇలానే ముగిసిపోతుంది తర్వాత బుక్ చేద్దాము అనేసరికి క్షణాల్లోనే దుకాణాల్లోని నో స్టాక్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి ఇది ఇలా ఉంటే రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు ఫర్టిలైజర్ డీలర్లు లింకు మందుల పేరుతో రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు హమాలీ ఎక్కువైందని అని చెప్పి అదనపు వసూళ్లు చేస్తున్నారు ఒక్క బ్యాగు తీసుకున్న వారిని సైతం వదలకుండా చిల్లర లేవు అంటూ ఎలుకల మందులు ఆ పైన తీసుకున్న వారికి గులకల మందులు ఇలా ప్రతి ఒక్క రైతుకు తప్పనిసరి లింకు మందులను అంటగడుతున్నారు దీంతో రైతులపై అధిక భారం పడుతుంది అసలే మందుల కొరత ప్రశ్నిస్తే బుకింగ్ గడువు ముగుస్తుంది ఇక్కడి వరకు రావటమే గగనం అంటూ దిక్కుతోచని రైతులు డీలర్లు అంటగట్టే మందులను సైతం కొనాల్సి వస్తోంది ఇది ఇలా ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సైతం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సాంకేతిక సమస్యలు తలపోటుగా మారాయి

# గోవింద నామస్మరణతో మార్మోగిన తెలంగాణ తిరుమల







**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 29:** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులో వెలసిన తెలంగాణ తిరుమల దేవస్థానం శ్రావణ శనివారం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 'గోవిందా.. గోవిందా.. ఏడుకొండలవాడా వెంకటరమణ గోవిందా' అనే నామస్మరణతో శ్రీవారి గిరులు మార్మోగిపోయాయి. శ్రావణమాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక వాహనాల్లో, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన వాహనాల్లో కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. కొందరు భక్తులు కాలినడకన కొండను చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్న భక్తులు తమ కుటుంబాలను చల్లగా చూడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, శంభు రెడ్డి ఆధ్వర్యంలో వర్ష యాగం నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. బాన్సువాడ నుంచి కొండ వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిచేలా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషి చేశారు. కొండ దిగువ నుంచి పైభాగం వరకు భక్తుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. మహిళలు స్వచ్ఛందంగా సేవలందిస్తూ భక్తులకు సహకరించారు. బీర్కూర్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ అప్పారావు, బీర్కూర్ తాండ సర్పంచ్ దేవి సింగ్, ఆలయ కమిటీ సభ్యులు నరసరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువత కొండపైనే ఉండి భక్తులకు స్వామివారి దర్శనం సులభంగా జరిగేలా స్వచ్ఛందంగా సేవలందించారు. యువత సేవలను ఆలయ కమిటీ, భక్తులు అభినందించారు.

# అన్నబహు సాటే విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ నాయకులు యాదవ్ సూర్య వంశీ**



**డోంగ్లీ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** ఈనెల 30న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు డోంగ్లి మండలంలోని హసన్ టాక్లి గ్రామంలో అన్నా బహు సాటే విగ్రహవిష్కరణ ఉంటుందని, ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జనాలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జుక్కల్ నియోజకవర్గం నాయకులు యాదవ్ సూర్య వంశీ ఒక ప్రకటన ద్వారా కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మాదిగ జాతి కులస్తులు భారీ సంఖ్యలో తరలిరావాలని మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకాలని కోరారు. హసన్ టాక్లి గ్రామంలో అన్నా బహు సాటే విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

# సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి భక్తుల పాదయాత్ర



**డోంగ్లి ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా భక్తులు మూడు రాష్ట్రాల సరిహద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో పాదయాత్రతో చేరుకున్నారు. జుక్కల్ మండలంలోని మాదాపూర్ హంగర్గా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు భజన కీర్తనలతో దాదాపుగా 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడంతో ఆంజనేయస్వామి ఆలయం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. అన్నదానాలతో ఆలయ ఆవరణం భక్తులతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారులు భక్తుల సహాయార్థం ముమ్మర ఏర్పాట్లు చేశారు.

# ఉగ్రవాయిలో 459 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు**



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు 459 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, జీపీ ఓ రవి, రేషన్ డీలర్ లావణ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ రేషన్ సరుకులు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో 459 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరగడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులను పొందడంతో పాటు అర్హతను బట్టి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, రేషన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను తనికి చేసిన హౌసింగ్ ఏఈ



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 29 ప్రజా జ్యోతి** గూడెం, శాబ్దిపూర్, క్యాసం పల్లి తండా, నరసన్నపల్లి, గర్గుల్ ఇస్రోజీవాడి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ రామ శనివారం పరిశీలించారు. గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై హౌసింగ్ ఏఈ రాము తనిఖీ
ఐదు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన.. నిర్మాణాల పురోగతిపై ఆరా
కామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ రాము క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా కొనసాగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గూడెం, శాబ్దిపూర్, క్యాసం పల్లి తండా, నరసన్నపల్లి, ఇస్రోజీవాడి గ్రామాల్లో పర్యటించిన హౌసింగ్ ఏఈ రాము, ఆయా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించారు. ఇళ్ల నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయనే విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా పనులను కొనసాగించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, లబ్ధిదారులకు అందుతున్న సహాయం, నిర్మాణ పనుల పురోగతి తదితర అంశాలపై స్థానికంగా వివరాలు సేకరించారు. నిర్మాణ పనులు వేగవంతం చేసి అర్హులైన లబ్ధిదారులు త్వరగా తమ సొంత ఇంటిలోకి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గూడెం గ్రామంలో హౌసింగ్ ఏఈ రాము పర్యటన సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పరిస్థితులను వివరించారు. అలాగే ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఏఈ వెంట ఉండి ఇళ్ల నిర్మాణ పనుల వివరాలను తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల తనిఖీలతో నిర్మాణ పనుల్లో మరింత వేగం పెరగడంతో పాటు, లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం అందుతుందని స్థానికులు పేర్కొన్నారు.

# పెద్దవాల్గొట్ గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మార్వో రవీందర్రావు



**సిరికొండ, ప్రజా జ్యోతి, 29** చేరుకున్న మండల కేంద్రంలోని పెద్దవాల్గొట్ గ్రామంలో తహసిల్దార్ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ పక్రియాలో ఓటర్ జాబితాలో వివరాలు మార్పు చేర్పులు ఏమన్నా ఉంటే మా సిబ్బందికి తెలియజేస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి సరి చేస్తారని అధికారులు, బి ఎల్ వో ల గ్రామస్తుల సహకారంతో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారని ఎమ్మార్వో తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత నర్సింగరావు, ఉప సర్పంచ్ రామ్, జి పి ఓ, పంచాయతీ కార్యదర్శి, బి ఎల్ ఎ ప్రతినిధులు, వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# రక్షాబంధన్ పురస్కరించుకొని తిరుగు ప్రయాణం

**చేయు తెలుగు ప్రయాణికులకు**
**టీజీఎస్ఆర్టిసి బోధన్ డిపో తరపున**
**రక్షాబంధన్**



**కోటగిరి, ఆగస్టు 29 ,ప్రజాజ్యోతి :** బోధన్ బస్టాండ్ ప్రాంతంలో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని తిరుగు ప్రయాణం చేయు తిరుగు ప్రయాణికులకు ప్రయాణికులకు తిరుగు ప్రయాణం చేసే వారికి ఆడపడుచులకు టి. జి. ఎస్. ఆర్ .టి బోధన్ డిపో శనివారం తన తరపున శుభవార్త. రాఖీ పండుగను పురస్కరించుకొని బోధన్ డిపో ఆధ్వర్యంలో టీజీఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సులను నడుపుచున్నది. కావున ఇట్టి సదా అవకాశాన్ని ప్రయాణికులు సద్విని చేసుకోవాలని కోరుచున్నాము. ప్రత్యేక బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు 31.08.2026 ఒక్క రోజు మాత్రమే అదనపు చార్జీలు మీ నుండి వసూలు చేయబడతాయి. ముందస్తు సీట్ల బుకింగ్ కొరకు టిఎస్ఆర్టీసీ.ఐఎన్ లో రిజర్వేషన్ చేసుకోగలరు. మీ సుఖవంతమైన ప్రయాణమే మా ధ్యేయం...

# యూరియా యాప్ ను రద్దు చేయాలని వినతి



**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో వెంకటరమణకు యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా యాప్ వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున తక్షణం ఇట్టి యాప్ను రద్దు చేయాలని అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు సాగునీరు అంతే అందించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. సన్న రకాలు వేసిన రైతులందరికీ 500 రూపాయల బోనస్ వర్తించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ అసైన్డ్ భూములకు పట్టాలు అందజేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్ సింగ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ముప్కాల్ హనుమాన్ మందిరంలో ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం.





**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 29** ముప్కాల్ మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ట మహేష్, కార్యదర్శి, కోశాధికారి, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం దండుగా... పట్టణాలకు వలస

## వ్యవసాయం అంటే పండుగ అని నిరూపిస్తున్న గ్రామీణ ప్రాంత అన్నదాతలు






**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 29:** వ్యవసాయం దండుగా మారడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, సకాలంలో వర్షాలు కురవకపోవడం, పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలతో నష్టం వాటిల్లడం వంటి సమస్యలు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మరోవైపు పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడు గిట్టుబాటు ధర లభించకపోవడంతో అన్నదాతలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు పెట్టుబడులు పెరిగిపోవడం, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలు భారంగా మారడం.. మరోవైపు పంటలకు సరైన ధర రాకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. దీంతో కొందరు రైతులు వ్యవసాయాన్ని వదిలి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అయితే కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని కొంతమంది రైతు కుటుంబాలు మాత్రం వ్యవసాయాన్ని వదలకుండా తమ జీవన విధానంగా కొనసాగిస్తూ, 'వ్యవసాయం అంటే పండుగ.. రైతే రాజు' అని చాటిచెబుతున్నారు.

**భవనాలపై రైతు జీవన చిత్రాలు**

ప్రస్తుతం నూతన గృహాలు నిర్మించుకునే సమయంలో చాలా మంది తమ ఇష్టదైవాల చిత్రాలను గోడలపై చిత్రించుకోవడం సాధారణంగా కనిపిస్తుంది. అయితే బీర్కూర్ మండలంలోని కొందరు రైతులు మాత్రం తమ భవనాలపై వ్యవసాయానికి సంబంధించిన చిత్రాలను ప్రత్యేకంగా వేయించుకుంటూ రైతు కుటుంబాలుగా తమ గుర్తింపును చాటుకుంటున్నారు. నాగలితో పొలం దున్నుతున్న రైతు, ఎడ్ల జోడితో దుక్కి దున్నుతున్న అన్నదాత, ఆవు తన దూడకు పాలు ఇస్తున్న దృశ్యాలను నూతన భవనాలపై పెయింటింగ్‌లుగా వేయిస్తున్నారు. ఈ చిత్రాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకోవడంతో పాటు వ్యవసాయం, పాడి పశువుల ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి.

**తిమ్మాపూర్‌లో రైతు కుటుంబం ప్రత్యేకత**

బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతు మురళి తన తండ్రి, తాతల నుంచి వచ్చిన వ్యవసాయ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ తన పిల్లలకు ఆస్తిని పంచిపెడుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మురళి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెకు ఘనంగా వివాహం జరిపించడంతో పాటు ఇద్దరు కుమారుల వివాహాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. తమ తాతలు నిర్మించిన పెంకుటింట్లోనే ఇన్నాళ్లు జీవించిన మురళి దంపతులు.. తమ కుమారులకు సొంతంగా మంచి ఇళ్లు ఉండాలనే ఉద్దేశంతో నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తిమ్మాపూర్––బీర్కూర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూమిలో ఇద్దరు కుమారులకు ఒకే విధంగా రెండు నూతన భవనాలను నిర్మించారు. ఆ భవనాలపై 'రైతే రాజు' అనే నినాదంతో పాటు ఎడ్ల జోడితో నాగలి పట్టుకుని పొలం దున్నుతున్న రైతు చిత్రాలను వేయించారు. ఈ చిత్రాలను చూసిన ప్రతి ఒక్కరికీ ఆ కుటుంబానికి వ్యవసాయంపై ఉన్న మమకారం స్పష్టంగా కనిపిస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**ఆవు.. దూడ చిత్రాలతో పాడి పశువుల ప్రాధాన్యత**

బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన రైతు రమణరావు తన నూతన భవనంపై ఆవు తన దూడకు పాలు ఇస్తున్న దృశ్యాన్ని చిత్రంగా వేయించారు. పాడి పశువుల పెంపకం రైతు కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమని చాటిచెప్పేలా ఈ చిత్రం ఉంది. అదేవిధంగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ జెట్టి ఇటీవల నిర్మించిన నూతన భవనంపై కూడా ఆవు తన దూడకు పాలు ఇస్తున్న అందమైన చిత్రాన్ని పెయింటింగ్‌గా వేయించారు. తమ కుటుంబం అన్నదాతల కుటుంబమని, వ్యవసాయం తమ జీవన విధానమని తెలియజేసేలా ఈ చిత్రాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయాన్ని వదిలి పట్టణాల వైపు వెళ్లిపోతున్న పరిస్థితుల్లోనూ తమ భవనాలపై రైతు జీవన చిత్రాలను వేయించుకుని వ్యవసాయంపై తమకున్న గౌరవాన్ని చాటుతున్న ఈ రైతు కుటుంబాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. రైతే రాజు.. రైతు లేనిదే రాజ్యం లేదనే సందేశాన్ని తమ ఇళ్ల గోడలపై సజీవంగా నిలిపిన ఈ అన్నదాతలకు అభినందనలు, సెల్యూట్ చేయాల్సిందేనని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

# తిమ్మక్‌పల్లిలో అభివృద్ధి పనులకు పెద్దపీట

ముదిరాజ్ సంఘం భవనం నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు పనుల పరిశీలన

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం.

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి జెడ్ పి సీ ఈ ఓ చందర్ నాయక్

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం :

సర్పంచ్ గుర్రాల లక్ష్మి







**కామారెడ్డి టౌన్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం పెద్దపీట వేస్తోంది. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గ్రామంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జెడ్‌పీవో చందర్ నాయక్, ఎంపీడీవో హెప్సీబా రాణి, సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ తదితరులు గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, మ్యాజిక్ సోఫిట్, వీవీజీ రామ్‌జీ పనులతో పాటు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇతర పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**ముదిరాజ్ సంఘం భవనం పనుల పరిశీలన**

తిమ్మక్‌పల్లి గ్రామంలోని ముదిరాజ్ సంఘం భవనం వద్ద కొనసాగుతున్న పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. భవనం నిర్మాణ పనుల పురోగతి, పరిసరాల అభివృద్ధి, ప్రజలకు అందుబాటులోకి రానున్న సౌకర్యాలపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముదిరాజ్ సంఘం భవనం నిర్మాణం పూర్తయితే సంఘ సభ్యులకు సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు వివిధ సామాజిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దని అధికారులు పేర్కొన్నారు. భవనం నిర్మాణ పనులు నిర్ణీత ప్రమాణాల ప్రకారం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి**

గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కూడా అధికారులు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, లబ్ధిదారులకు అందుతున్న సహాయం, నిర్మాణ సమయంలో ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు ఆరా తీశారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ పాలకవర్గానికి సూచించారు.

**అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత**

గ్రామంలో కొనసాగుతున్న మ్యాజిక్ సోఫిట్, వీవీజీ రామ్‌జీ పనులతో పాటు ఇతర పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని అధికారులు పరిశీలించారు. అభివృద్ధి పనులను కేవలం పూర్తి చేయడం కాకుండా ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులు ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నందున ప్రతి పనిలో పారదర్శకత, నాణ్యత ఉండేలా చూడాలని అధికారులు సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

**గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ గుర్రాల లక్ష్మి**

ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ తిమ్మక్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులు, వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనం, ఇందిరమ్మ ఇళ్లు, మ్యాజిక్ సోఫిట్, వీవీజీ రామ్‌జీ తదితర అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

ప్రతి పనిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారులతో సమన్వయంతో ముందుకు : ఉపసర్పంచ్**

ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐక్యంగా పనిచేస్తోందని తెలిపారు. గ్రామంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. గ్రామస్తుల సూచనలు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యత కలిగిన పనులను గుర్తిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

**అధికారుల క్షేత్రస్థాయి పర్యవేక్షణ**

ఎంపీడీవో హెప్సీబా రాణి గ్రామంలోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సూచించారు. గ్రామస్తులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, మంజూరైన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్ గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించారు. పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వివరించారు.

అంగన్‌వాడీ, పాఠశాల పరిసరాల పరిశీలన

అధికారులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల పరిసరాలను కూడా పరిశీలించారు. చిన్నారులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన సౌకర్యాలను గుర్తించి సంబంధిత శాఖల సహకారంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనులపై గ్రామస్తుల హర్షం

తిమ్మక్‌పల్లి గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగడంతో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ పాలకవర్గం అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం వల్ల అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్‌పీవో చందర్ నాయక్, ఎంపీడీవో హెప్సీబా రాణి, సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ నవీన్, అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వర్ణయాగం

వర్ణయాగంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, శంభు రెడ్డి దంపతులు





**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 29:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పుష్కలంగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కలియుగ దైవం శ్రీనివాసుని ప్రార్థిస్తూ తెలంగాణ తిరుమల దేవస్థానంలో వర్ణయాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణమాస శనివారం సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న తెలంగాణ తిరుమల దేవస్థానంలో ఆలయ ధర్మకర్తలు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, ఆయన సోదరుడు శంభు రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, వారి సతీమణులు భక్తిశ్రద్ధలతో వర్ణయాగంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిపూర్ణం చేశారు. తెలంగాణ ప్రాంతమంతా సమృద్ధిగా వర్షాలు కురిసి పచ్చని పంటలతో కళకళలాడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని శ్రీనివాసుని ప్రార్థించినట్లు వారు తెలిపారు.ల వేద పండితులు అభిలాష్, నందు కిషోర్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా వర్ణయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి.

## శ్రావణ శనివారం.. కిష్టాపూర్‌లో అన్నదాన కార్యక్రమం



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 29:** శ్రావణమాసం సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శ్రావణమాసంలో అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమని, అన్నదానం మహాదానంగా భావిస్తారని తెలిపారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక భావనతో పాటు సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో బిదోహదపడతాయన్నారు. అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ మానేవ్వ గంగౌండ ఉప సర్పంచ్ కృష్ణ వార్డు సభ్యులు గోపాల్, విఠల్,కృష్ణ గ్రామ పెద్దలు శ్రీను పటేల్, సాయిలు,శ్రీకాంత్,శ్రీనివాస్, భూమేష్ యువకులు, భక్తులు పాల్గొని తమ సహకారం అందించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు నిర్వాహకులను అభినందించారు.

## అంతర పంటపై ఆత్మ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన

-- ఏవో భాను శ్రీ



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో సోయాబీన్––కంది అంతర పంట సాగుపై ఆత్మ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సోయాబీన్‌తో కందిని అంతర పంటగా సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, పంటల సరైన నిష్పత్తి, విత్తన మోతాదు, పంట యాజమాన్య పద్ధతులు మరియు అధిక దిగుబడితో పాటు అదనపు ఆదాయం పొందే అవకాశాలపై అవగాహన కల్పించడం జరిగింది.అంతర పంట విధానం ద్వారా భూమి, నీరు మరియు వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు పంటల వైవిధ్యం పెరిగి రైతులకు మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయి.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ఏవో భాను శ్రీ , ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

# మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడలను ప్రోత్సహించాలి





**-- అదనపు కలెక్టర్ విక్టర్**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం దోమకొండ కోటలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దోమకొండ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన క్రీడా సేవలు, ఆయన సాధించిన విజయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత తమలోని క్రీడా ప్రతిభను వెలికితీసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, యువతీ యువకులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ట్రస్ట్ ప్రతినిధి కామినేని అనిల్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, దోమకొండ కోట మేనేజర్ బాబ్జీ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 30న మందకృష్ణ మాదిగ రాక



**డోంగ్లి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని హసన్ టాక్లీ గ్రామంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం నాడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దత్తు నక్కేవార్ ఒక ప్రకటన లో తెలిపారు. గ్రామంలో ఏర్పాటు చేయనున్న లోక్ షాహీర్ అన్నాభౌ సాఠే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరవు తున్నట్లు సర్పంచ్ వెల్లడిం చారు. ఈచారిత్రక చైతన్యవంతమైన కార్యక్రమా నికి మానవతా వాదులు, శ్రేయోభిలాషులు, అభిమా నులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ప్రత్యేకంగా పిలిపించారు,

## పెద్ద టాక్లీలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ



**డొంగ్లీ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** కామరెడ్డి జిల్లా డోంగ్లి మండలం పెద్ద టాక్లీ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయం అన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామ పంచాయతీలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ తాంఁడ్ర మనీషా రామస్వామి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల రాజు, జీపీవో సూర్యవంశీ, పంచాయతీ కార్యదర్శి బండి నరేష్, దుంపల బాలరాజుతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**ఎల్లారెడ్డి, ఆగస్టు -29(ప్రజా జ్యోతి )** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం, ఐక్యూఏసీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వ్యావహారిక భాషోద్యమకారుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ – మాతృభాషలో ప్రావీణ్యం సంపాదించుకున్నప్పుడే ఇతర భాషల్లో నైపుణ్యం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు తెలుగు భాషను గౌరవించి, దాని ఔన్నత్యాన్ని కాపాడాలని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడు, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డా. శంకరయ్య మాట్లాడుతూ – మన మాతృభాషతోనే మనకు గుర్తింపు ఉందని, భాష నది లాంటిదని, ఇతర భాషా పదాలను తనలో కలుపుకుని ముందుకు సాగుతుందని అన్నారు. ఇతర భాషల కవులు సైతం తెలుగు భాషను 'సుందర తెలుగు' అని కొనియాడారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. చంద్రకాంత్ మాట్లాడుతూ – అంతరించిపోయే భాషల జాబితాలో తెలుగు కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుండే తెలుగును తప్పనిసరిగా బోధించాలని, తెలుగు భాష పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. అరుణ్ కుమార్, డా. గంగారెడ్డి, డా. సిద్దురాజ్, రాణి, కృష్ణ ప్రసాద్, డా. గోదావరి, నరేష్ గౌడ్, రాజు, సురేష్ రెడ్డి, కీర్తి స్వప్న, సంగీత, మహమూద్, లక్ష్మణ్, పవన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూసంపేట్ పాఠశాలలో ఘనంగా వనమహోత్సవం



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** ఎం.పి.పి.ఎస్ పోసానిపేట్, అర్జనవాడ పాఠశాలల్లో ఘనంగా వనమహోత్సవం పోసానిపేట్/అర్జనవాడ లో పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో ఎం.పి.పి.ఎస్ పోసానిపేట్ మరియు అర్జనవాడ ప్రైమరీ పాఠశాలల ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కలిసి పాఠశాల ప్రాంగణంలో పలు రకాల నీడనిచ్చే, పూల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థులు స్వయంగా తయారు చేసిన విత్తన బంతులను స్థానిక పల్లె ప్రకృతి వనంలో మరియు సమీప అటవీ ప్రాంతాల్లో చల్లారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్లు జ్యోత్స్న దేవి,ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. హాజరైన ముఖ్యాతిథులు, అధికారులు సిబ్బంది అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎఫ్ ఎస్ ఓ లు సునీత, మమత , బీట్ ఆఫీసర్లు పాల్గొని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, విడిసి చైర్మన్ మరియు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు. పాఠశాల సిబ్బంది. విద్యార్థులు ఉపాధ్యాయులు శివకృష్ణ, శ్రీనివాస్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ పోటీలు

**బాలురలో గర్గుల్ జట్టు ప్రథమం. బాలికల్లో కేజీబీవీ కామారెడ్డి విజయం**







**కామారెడ్డి, టౌన్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-17 బాలబాలికల 7-ఎ-సైడ్ జిల్లా స్థాయి హాకీ పోటీలను శనివారం ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. బాలుర విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ గర్గుల్ జట్టు ప్రథమ స్థానంలో, స్ప్రింగ్‌ఫీల్డ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలికల విభాగంలో కేజీబీవీ కామారెడ్డి జట్టు ప్రథమ స్థానం, ఎంజేబీటీ కామారెడ్డి జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించి వారికి మెరుగైన శిక్షణ, అవకాశాలు కల్పించాలని అన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ అధ్యక్షులు నీలం లింగం, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వెంకట్, కోశాధికారి నోముల మధుసూదన్ రెడ్డి, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పురపాలక సంఘ అత్యవసర సమావేశం



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులుఅదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి కామారెడ్డి, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి సూచించారు. శనివారం కామారెడ్డి పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఆగస్టు నెలకు సంబంధించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 9 ఎజెండా అంశాలను కౌన్సిల్ సభ్యుల ముందుంచి చర్చించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పురపాలక సంఘానికి సంబంధించిన వివిధ అంశాలపై సభ్యులు చర్చించారు. ఎజెండాలో ప్రతిపాదించిన 9 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అత్యవసర సమావేశంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘంలోని ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించి, ఆయా వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనను ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వార్డుల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, మాట్లాడుతూ..!

జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 84 వేల 742 నోటీసుల జనరేట్ చేయబడి 36 వేల 664 నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. 2102 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కామారెడ్డి తహసిల్దార్ హిమబిందు, సూపరిడెంట్ రాజేశ్వర్. ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాపాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 29(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి రామాలయంలో శనివారం మహా పాదయాత్ర కరపత్రాన్ని నిర్వాహకులు కిషోర్ పంతులు , మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాస ఆఖరి శనివారం రోజున నిర్వహించే మహా పాదయాత్ర ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నిజాంసాగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంజనాద్రి క్షేత్రం నుండి వచ్చే సెప్టెంబర్ 05, 2026 శనివారం ఉదయం 7:00 గంటలకు ఈ మహా పాదయాత్ర ప్రారంభం కానుందని అన్నారు. అంజనాద్రి క్షేత్ర పూజారి కిషోర్ పంతులు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగుతుంది. ఈ పాదయాత్ర బ్రాహ్మణపల్లి నుండి ప్రారంభమై నర్సింగరావ్ పల్లి, పిట్లం, చౌరస్తా, వడ్డేపల్లి గేట్, మాగి గేట్, గొర్గల్, నిజాంసాగర్, సుల్తాన్ నగర్, బొగ్గు గుడిసె, హాసన్ పల్లి, కళ్యాణి వీర హనుమాన్ మందిర్, తిమ్మారెడ్డి గేట్, ఎల్లారెడ్డి పురవీధుల మీదుగా ఎల్లారెడ్డి రామాలయం వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి రామాలయంలో మహా పాదయాత్ర కరపత్రాన్ని నిర్వాహకులు కిషోర్ పంతులు , మోహన్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామాలయ నిర్వాహకులు సిద్ధి ప్రకాష్ గారు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు, యోగ పరివార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తులు పంపించే ఎ పి కే ఫైల్స్, యాప్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయడం, తెలియని యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాల వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని వివరించారు.

**ఓటీపీ అడిగితే అప్రమత్తం కావాలి**

బ్యాంకు అధికారులు, పోలీసులు, ప్రభుత్వ అధికారులు ఎవరూ ఫోన్ చేసి ఓటీపీలు అడగరని డీఎస్పీ స్పష్టం చేశారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం వివరాలు, పిన్, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంకింగ్ వివరాలు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీని ఇతరులకు చెప్పకూడదని ప్రజలకు స్పష్టంగా సూచించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో ఎవరైనా మోసపోయినట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించాలని తెలిపారు. ముఖ్యంగా మోసం జరిగిన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా ఫిర్యాదు చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**హెల్మెట్‌తోనే ద్విచక్ర వాహనం నడపాలి**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డీఎస్పీ మధుసూదన్ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించవద్దని, అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు భద్రత విషయంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.

**మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి**

మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును తీవ్రంగా



దెబ్బతీస్తుందని డీఎస్పీ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి, సమాజ సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాల గురించి సమాచారం తెలిసిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు వంటి సమస్యలను అరికట్టడంలో కేవలం పోలీసులే కాకుండా ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని డీఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అన్నారు.

**అత్యవసర సమయంలో 100/112కు సమాచారం**

ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని డీఎస్పీ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు, సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి విషయాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

మాటలు.. పాటలతో పోలీసుల అవగాహన

కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాబృందం సభ్యులు మాటలు, పాటలు, కళారూపాల ద్వారా సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా సందేశాలను అందిస్తూ



జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ శ్రీ మధుసూదన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీధర్ గౌడ్, మాచారెడ్డి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ విజయ్, సైబర్ క్రైమ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ నరేష్, ట్రాఫిక్ ఇన్‌చార్జి ఆర్ఎస్ఐ శ్రీ చంద్రశేఖర్, మాచారెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జిలు హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, యు. శేషారావు, పీసీ ప్రభాకర్ తదితరులు మాటలు, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పాల్వంచ గ్రామ సర్పంచ్ శ్రీ శేఖర్, ఉపసర్పంచ్ శ్రీ సత్యం, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలను విన్నారు.

**ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం**

సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు సమాజంలో సామాజిక రుగ్మతలను అరికట్టేందుకు ప్రజల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, చుట్టుపక్కల వారిని కూడా సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాలని సూచించారు.

"తెలియని లింక్‌పై క్లిక్ చేయొద్దు.. ఏ పి కే యాప్ ఓపెన్ చేయొద్దు.. ఓటీపీ ఎవరికీ చెప్పొద్దు.. మోసపోతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి" అనే సందేశాన్ని పోలీసులు ప్రజలకు బలంగా వివరించారు.

# ఎఫ్ఎల్ఎన్ పరీక్షల నిర్వహణపై సీఆర్‌పీ రాములు పరిశీలన

**కామారెడ్డి టౌన్ , ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండల పరిధిలోని ఇస్రోజీవాడి, గర్గుల్ ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరీక్షలను సీఆర్‌పీ రాములు ఆధ్వర్యంలో పరిశీలించారు. విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం, చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించేందుకు చేపడుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఈ పరీక్షలను నిర్వహించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని తెలుసుకోవడంతో పాటు వారికి మరింత మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా సీఆర్‌పీ రాములు పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ పరీక్షల నిర్వహణ తీరును, విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు ప్రశ్నలకు ఏ విధంగా సమాధానాలు ఇస్తున్నారు, వారికి చదువు, రాత, సంఖ్యలపై ఎంతమేర అవగాహన ఉంది అనే అంశాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.

సమయపాలన ఎంతో ముఖ్యం

సీఆర్‌పీ రాములు మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభ్యాసంలో సమయపాలన ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రతి రోజూ ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్ణీత సమయానికి పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. పాఠశాలకు వచ్చిన అనంతరం తరగతులకు కూడా నిర్ణీత సమయానికి వెళ్లి బోధన ప్రారంభించాలని తెలిపారు. తరగతి గదిలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు పూర్తి స్థాయిలో బోధన అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సీఆర్‌పీ రాములు సూచించారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడంతో పాటు చదువులో వెనుకబడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను కేవలం బోధించడం కాకుండా వారు అర్థం చేసుకునే విధంగా సులభమైన పద్ధతుల్లో బోధించాలని సూచించారు.

**ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టి**

ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడితే భవిష్యత్‌లో వారు ఉన్నత విద్యను సులభంగా అభ్యసించగలరని అన్నారు. అందువల్ల చిన్న తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని కోరారు. పాఠశాలలో క్రమశిక్షణ, సమయపాలన, విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి విద్యార్థిని తన సొంత బిడ్డలా భావించి విద్యాబోధన అందించాలని పేర్కొన్నారు.

**విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి**

విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆయా అంశాల్లో ప్రత్యేక బోధన అందించాలని సీఆర్‌పీ రాములు తెలిపారు. ఎఫ్ఎల్ఎన్ పరీక్షల ద్వారా విద్యార్థుల ప్రస్తుత స్థాయిని అంచనా వేసి, తదుపరి రోజుల్లో వారి అభ్యసన స్థాయిని మరింత మెరుగుపరిచేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచేందుకు పాఠ్యాంశాలను సృజనాత్మకంగా బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాలుగా మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయి, క్రమశిక్షణ వంటి అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తల్లిదండ్రులకు కూడా వారి పిల్లల విద్యా ప్రగతిపై సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు వేదశ్రీ, రంజిత, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు జ్యోతి విద్యా వాలంటర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు. ఎఫ్ఎల్ఎన్ పరీక్షలను విద్యార్థులు ఆసక్తిగా, ఉత్సాహంగా రాశారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సీఆర్‌పీ రాములు సూచించారు.

# 30 ఏళ్లుగా జీవనాధారమైన ఒంటరి మహిళ డబ్బా తొలగింపుపై తీవ్ర నిరసన

**పోలీసుల పక్షపాత వైఖరికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 2వ తేదీన పోలీస్ స్టేషన్ ఎదుట మహాధర్నా**

**మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

**సూర్యాపేట** కోదాడ నియోజకవర్గంలో చట్టబద్ధమైన పాలన లేకుండా పోయిందని, అమాయకులపై దౌర్జన్యాలు చేస్తూ ఆటవిక రాజ్యం, పోలీసు రాజ్యం నడుపుతున్నారని కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి బాధితురాలు గంధం కనకమ్మ కుటుంబాన్ని పరామర్శించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసు అధికారుల తీరును, అధికార పక్ష కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఎండగట్టారు. వాట్సాప్ గ్రూపులలో ఫార్వర్డ్ మెసేజ్‌లు పెట్టారనే చిన్న కారణంతో హైదరాబాద్‌లో ఉన్న ఉపేందర్ అనే వ్యక్తిని ఏదో దేశద్రోహి తరహాలో కోదాడ పోలీసులు బలగాలతో వెళ్లి పట్టుకొచ్చి, అర్ధరాత్రి వరకు విచారణ పేరిట మానసిక క్షోభకు గురిచేశారని ఆరోపించారు. న్యాయవాదులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ కల్పించుకునేంత వరకు అక్రమంగా నిర్బంధించారని మండిపడ్డారు. ఉపేందర్‌కు సోదరి అయినందుకే కక్షగట్టి, కోదాడ బొడ్రాయి సెంటర్‌లో గత 30 ఏళ్లుగా పాన్ డబ్బా నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కనకమ్మ అనే ఒంటరి మహిళ డబ్బాను తెల్లవారుజామున అకస్మాత్తుగా తొలగించడం దుర్మార్గమని పేర్కొన్నారు. రాఖీ పండుగ వేళ న్యాయం కోసం నిరసన తెలిపిన మహిళలు, కుటుంబ సభ్యులపై సీఐ శివశంకర్ నేతృత్వంలో పోలీసులు గూండాల మాదిరిగా వ్యవహరించి దాష్టీకం ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ బాధ్యతలు చేపట్టిన తర్వాతే పట్టణంలో





గంజాయి దందాలు, అక్రమాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆరోపించారు. పట్టుబడ్డ క్వింటాన్నర గంజాయిని మాయం చేసి అమ్ముకున్నా, బర్రెల దొంగల నుంచి లంచాలు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నా పోలీసు ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. గతంలో తన ప్రెస్ మీట్‌పై ఒక సీఐ హోదాలో ఉండి అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినప్పుడు, ఆధారాలతో డీజీపీ, ఎస్పీ, డీఐజీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేసినా ఏడాదిన్నరగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తుచేశారు. జాతీయ రహదారిపై గంటల తరబడి ట్రాఫిక్ జామ్ జరిగి ఆరుగురు ప్రాణాలు కోల్పోతే స్పందించని పోలీసులు, సామాన్యుల పొట్ట కొట్టడానికి మాత్రం ఉత్సాహం చూపుతున్నారని విమర్శించారు. గతంలో రాజకీయ ఇబ్బందులు పెట్టేందుకు దళిత బిడ్డ కర్ల రాజేష్ ను ఎలా పొట్టనబెట్టుకున్నారో గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే రీతిలో ఉపేందర్ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి రోడ్డున పడేసే కుట్రలు చేస్తున్నారని హెచ్చరించారు. సామాన్య ప్రజల పొట్టకొట్టే దౌర్జన్యాలు ఆపాలని, బాధిత మహిళ కుటుంబానికి తక్షణమే పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల ఏకపక్ష వైఖరికి, అక్రమ కేసులకు నిరసనగా సెప్టెంబర్ 2వ తేదీన సహచర, ప్రజాస్వామిక పక్షాలను కలుపుకుని కోదాడ పోలీస్ స్టేషన్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. చట్టం ప్రకారం న్యాయపోరాటం చేయడంతో పాటు ప్రజాక్షేత్రంలోనూ బాధితుల పక్షాన పోరాడుతామని స్పష్టం చేశారు.

## స్థానిక సమస్యలపై సీపీఎం పోరుబాట



**గాంధారి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతీరామ్ నాయక్ తెలిపారు. ఈ నెల 31న సోమవారం మండల కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పోడు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. చిన్నగుట్ట తండా, నేరల్ తండాలకు చెందిన గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి వెంటనే పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. మతు సంగం పరిధిలోని సర్వే నంబర్లు 119, 175లో ఉన్న వందల ఎకరాల భూమి విషయమై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. భూముల సర్వే పేరుతో ప్రక్రియను నిలిపివేయడంపై అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు. గాంధారి మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు లేక పలువురు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోలేకపోతున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 120 గజాల ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విద్యుత్, రోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి పోరాటాలను కొనసాగిస్తామని సీపీఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ నాయక్, కిషన్‌రావు, రాములు, మధు, కిషన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పేట్‌సంగంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**గాంధారి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం పేట్‌సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం, అంతర్జాతీయ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. బాల, బాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించారు. మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన క్రీడా స్ఫూర్తి, హాకీ రంగానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలతో ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించారని, భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1956లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ఆయన జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ రవికుమార్, ఉపాధ్యాయులు సత్యభూషన్, గోవర్ధన్, జైపాల్, గీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మాన

**రామడుగు:** రామడుగు మండలం గోపాల్ రావు పేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున గోపాల్ రావుపేట ప్రభుత్వ పాఠశాల లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడా కారులు రేణికుంట అభిషేక్ వాలీబాల్ పల్లపు దివ్య శ్రీ వాలీబాల్ పీడీ దొడ్డ వీరపాల్ రెడ్డీని శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలుగు భాష దినోత్సవాన్ని పూరష్కరించుకొని తెలుగు ఉపాధ్యాయులు గుజ్జుం జలపతి రెడ్డి కుర్ర రవిని సన్మానించారు. లయన్స్ క్లబ్ మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి కర్ర శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైక్యత భావ సమైక్యత పెంపొందుతాయాని శరీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపందుతుందని వారు సూచించారు. ఎన్ని భాషలు వచ్చిన మాతృభాషను మరువద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పీడీ వీపాల్ రెడ్డి తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గొడుగు అంజి యాదవ్ పాకాల మోహన్ కోశాధికారి మూల అనంత రెడ్డి మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి కర్ర శ్యాం సుందర్ రెడ్డి డైరెక్టర్స్ ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి ఎడవెల్లి రాజిరెడ్డి పబ్బతి మల్లారెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

**సూర్యాపేట :** ఉత్తమ్ దంపతులు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని చేసిన అభివృద్ధిపై చర్చకి రావాలని వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని కోదాడ మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. శనివారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 5 ఏళ్ల ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి ఇప్పుడు జరిగిన అభివృద్ధిపై చర్చకు దమ్ము, ధైర్యం ఉంటే సమయము, ప్లేసు చెబితే అక్కడికి వస్తామని కానీ పుణ్య దంపతులపై వ్యక్తిగత విమర్శలు చేస్తే మా తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. కౌన్సిలర్ గా ఓడిపోయిన ఉపేందర్ అనే వ్యక్తి డబ్బా కొట్టు పెట్టుకొని బ్రతుకుతున్నాడు అన్న పదానికి అర్థం లేదని ఉత్తమ్ దంపతులు క్షుద్ర పూజలు చేస్తున్నారు అనటం సిగ్గుమాలిన చర్య అని దీని వెనక బొల్లం మల్లయ్య యాదవ్ హస్తం ఉందని అన్నారు. ఇలా అన్న వ్యక్తిని పట్టణ సిఐ ఏ ఆయుధం లేకుండా అతనిని అదుపులోకి తీసుకోవటం దానిని కూడా రాజకీయం చేయటం సబబు కాదని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ యువకులను రెచ్చగొట్టి ఈ విధంగా అనిపించటం వారి భవిష్యత్తుని నాశనం చేయడం ఘోరమైన చర్యఅని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవాకులు చవాకులు పేలితే కాంగ్రెస్ సైన్యం పొరపాటున కూడా

## బిజినెస్

### ఏథర్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్.. రూ.లక్షకే 'కోణార్క్'



ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ మరో స్కూటర్‌ను విపణిలోకి విడుదల చేసింది. 'కోణార్క్' (ఖ్రాష్ట్రవతీ ఖశీఖుతీఎ) పేరుతో తీసుకొచ్చిన ఈ స్కూటర్ ూ, ూ అనే రెండు వేరియంట్స్‌లో లభించనుంది. రూ.లక్ష ప్రారంభ ధరతో వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఎస్ వేరియంట్‌లో మొత్తం నాలుగు మోడల్స్‌ను తీసుకొచ్చింది.

**బ్యాటరీ సామర్థ్యం, రేంజ్ ఇలా..**

2.1ఎెఔష్త్ర బ్యాటరీ సామర్థ్యం కలిగిన ూ100 వేరియంట్ సింగిల్ ఛార్జ్‌తో 100 కి.మీ. (×ఱఙ) వరకూ ప్రయాణించవచ్చని కంపెనీ చెబుతోంది. అలాగే 2.7ఎెఔష్త్ర, 3.5ఎెఔష్త్ర బ్యాటరీ సామర్థ్యంతో పనిచేసే వేరియంట్స్ వరుసగా 125 కి.మీ. (×ఱఙ), 161 కి.మీ. (×ఱఙ) రేంజ్‌ను ఇవ్వనున్నాయి. వీటి టాప్ స్పీడ్ 70ఎెజూష్త్ర. కోణార్క్ 450ఔ ఆన్‌బోర్డ్ ఛార్జర్‌తో రానుంది. దీనిని 900ఔ ఆఫ్ బోర్డ్ ఛార్జర్‌కు అనుసంధానించడం ద్వారా మొత్తం 1.35ఎెఔ ఛార్జింగ్ సామర్థ్యాన్ని పొందవచ్చు. ఇంటి వద్ద 0-80శాతం ఛార్జ్ చేయడానికి ూ100 వేరియంట్‌కు 4 గంటల సమయం, ూ125కు 4గంటలా 30 నిమిషాలు, ూ161కు 5గంటలా 40 నిమిషాల సమయ పడుతుందని కంపెనీ చెబుతోంది. అదే కంబైన్డ్ ఛార్జ్ సాయంతో ఈ సమయం సగానికి తగ్గుతుందట. కేవలం 10 నిమిషాలు ఛార్జ్ చేయడం ద్వారా 13కి.మీ. వరకూ ప్రయాణించవచ్చని ఏథర్ వెల్లడించింది. ూ వేరియంట్‌లో 200 కి.మీ రేంజ్ ఇచ్చే మరో స్కూటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ఏథర్ తెలిపింది.

**సమయం, పని భారం తగ్గించేలా..**

ఇటు వినియోగదారులు, అటు ఏథర్ సర్వీస్ సెంటర్‌లలోని టెక్నీషియన్స్ సమయం ఆదాయ చేయడం కోసం కోణార్క్ డిజైన్‌లో కీలక మార్పులు చేసినట్లు ఏథర్ చెబుతోంది. క్షేత్రస్థాయిలో ఏథర్ వాహనాల 26 లక్షల కి.మీ. డేటాను విశ్లేషించి, సరికొత్త ఛాసిస్, పవర్‌ట్రైన్, ఎలక్ట్రానిక్స్ ఆర్కిటెక్చర్‌తో వీటిని తీర్చిదిద్దినట్లు చెబుతోంది. వివిధ విడి భాగాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా సర్వీసింగ్ చేసే సమయం ఆదా అవుతుందని, నిపుణుడైన టెక్నీషియన్ కేవలం 3 నిమిషాల్లో బ్యాటరీని ఊడదీసి, బిగించేలా తీర్చిదిద్దినట్లు తెలిపింది.

**అదనపు ఫీచర్లు..**

ఇక కోణార్క్ 31 లీటర్ల స్టోరేజ్ సామర్థ్యంతో రానుంది. 18ఔ యూఎస్‌బీ టైప్-సిపోర్ట్, అండర్ సీట్ ల్యాంప్, ూ100 వేరియంట్‌కు 4.2 అంగుళాల డిస్‌ప్లే మిగిలిన వాటికి 7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. పార్క్ అసిస్ట్ రివర్స్, ఆటోహోల్డ్ తదితర ఫీచర్లు కూడా ఉన్నాయి. కోణార్క్ జెడ్ వేరియంట్ అడ్వాన్స్ ఎలక్ట్రానిక్ బ్రేకింగ్ సిస్టమ్ (ూాజుదీూ)తో రానుంది. అలాగే దీనికి మేజిక్ కీ ఇవ్వనున్నారు. స్కూటర్ లాక్, అన్‌లాక్‌ను యాప్ ద్వారా నియంత్రించవచ్చు. గూగుల్ మ్యాప్స్, వాట్సాప్‌లను కూడా జెడ్ వేరియంట్‌లో ఉపయోగించుకోవచ్చు. థెఫ్ట్ అలర్ట్, రైడ్ స్టాటిస్టిక్స్, ఫైండ్ మై స్కూటర్, ఛార్జింగ్ పర్యవేక్షణ, ఓటీఏ అప్‌డేట్స్ వంటి వాటికి జెడ్ వేరియంట్ సపోర్ట్ చేస్తుంది.

# జియో ఐపీవోకు సెబీ సై.. రూ.37,700 కోట్ల నిధుల సమీకరణ?

**న్యూఢిల్లీ :** భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూ రాబోతున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) డిజిటల్ సర్వీసెస్ విభాగం.. జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ప్రతిపాదనకు మార్కెట్ రెగ్యులేటర్ సెబీ శుక్రవారం ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు సమాచారం జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్‌కు అందింది. ఈ ఏడాది జూన్‌లో ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ కోసం సెబీకి జియో తమ డ్రాఫ్ట్ పేపర్లను దాఖలు చేసిన విషయం తెలిసిందే.

**ఇదీ సంగతి..**

ఐపీవో ప్రక్రియలో సెబీ ఆమోదమే కీలకం. ఆ తర్వాత సెబీ నిబంధనలకు లోబడి పబ్లిక్ ఇష్యూ పనులను కంపెనీలు మొదలుపెట్టవచ్చు. కాగా, ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా 3.8 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.37,700 కోట్లు)ను జియో సమీకరించనున్నది. దీంతో ఇప్పుడు హ్యుందాయ్ పేరిట ఉన్న భారతీయ అతిపెద్ద ఐపీవో (3.3 బిలియన్ డాలర్లు) రికార్డు కనుమరుగుకానున్నది. నిజానికి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) ఐపీవో రూ.30,000 కోట్లతో రాబోతున్నది. వచ్చే నెల ద్వితీయార్థంలో ఉండొచ్చని అంచనా. కానీ ఇదికూడా జియో కంటే చిన్నదే. ఇదిలావుంటే డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) ప్రకారం.. జియో ప్లాట్‌ఫామ్స్ 27 కోట్లదాకా ఫ్రెష్ ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నది. ఇవి ఇష్యూ తర్వాత కంపెనీ మొత్తం ఈక్విటీ బేస్‌లో దాదాపు 2.9 శాతానికి సమానం. ఇక సంస్థ విలువను సుమారు 137 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. కాగా, సాధారణ కార్పొరేట్ అవసరాలకేగాక జియో ప్లాట్‌ఫామ్స్ మెటీరియల్ సబ్సిడరీ అయిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్‌కు సంబంధించిన కొన్ని బకాయిలను



పాక్షికంగాగానీ, పూర్తిస్థాయిలోగానీ చెల్లించేందుకు ఐపీవో నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ ఏడాది జూన్ ఆఖరునాటికి జియో ఇన్ఫోకామ్ సబ్‌స్క్రైబర్లు 53.3 కోట్లకుపైనే ఉన్నారు. చైనా మొబైల్ తర్వాత వినియోగదారుల ఆధారంగా ప్రపంచంలో ఇదే రెండో అతిపెద్ద సంస్థ కావడం విశేషం.

**ఫుల్ డిమాండ్?**

జియో ఐపీవోకు ఇన్వెస్టర్ల నుంచి ముఖ్యంగా రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందన్న అంచనాలున్నాయి. దేశీయ టెలికాం మార్కెట్‌లో ఇప్పుడు జియోదే హవా అన్న సంగతి విదితమే. కన్సాలిడేషన్ మోడ్‌లో ఉన్న టెలికాం రంగంలో ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ మినహా ఉన్నవి మూడే ప్రైవేట్ రంగ కంపెనీలు. అందులో వొడాఫోన్ ఐడియా కంటే ఎయిర్‌టెల్‌తోనే జియోకు గట్టి పోటీ. ఇక 5జీ నెట్‌వర్క్ విస్తరణ, శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు సైతం దేశీయ టెలికాం కంపెనీలకు మదుపర్లలో డిమాండ్‌ను పెంచుతున్నాయి. ఈ క్రమంలో జియో పబ్లిక్ ఇష్యూ వైపే ఇప్పుడు మదుపర్ల చూపంతా ఉన్నదని చెప్పకతప్పదు.

## ముంబైలో పాలు మరింత ప్రియం.. సెప్టెంబర్ 1 నుంచి కొత్త ధరలు

ముంబై నగరవాసులకు పాలు మరింత ప్రియం కానున్నాయి. స్థానిక పశువుల షెడ్లు, డెయిరీల నుంచి నేరుగా సరఫరా చేసే 'టబెలా' పాల టోకు ధరను పెంచాలని ముంబై మిల్క్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ నిర్ణయించింది. సెప్టెంబర్ 1 నుంచి లీటర్ టోకు ధరను ప్రస్తుతం ఉన్న రూ.93 నుంచి రూ.102కు పెంచనుంది. అంటే లీటర్‌పై రూ.9 పెరుగుదల. ఈ ధరలు 2027 ఫిబ్రవరి 28 వరకు అమల్లో ఉంటాయి. టోకు ధర పెరగడంతో వినియోగదా రులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం సుమారు రూ.100కు లభిస్తున్న ఈ పాలు.. కొత్త ధరల అమలుతో రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు దాదాపు రూ.110 వరకు చేరొచ్చని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.

**ఎందుకు పెంచారంటే..**

పశువుల పెంపకం, పాల ఉత్పత్తికి సంబంధించిన ఖర్చులు భారీగా పెరగడమే ధరల సవరణకు ప్రధాన కారణమని అసోసియేషన్ వెల్లడించింది. పశుదాణాలో ఉపయోగించే ధాన్యాలు, చుని, శనగ చుని, మొక్కజొన్న, నూనెగింజల పిండి (ఆయిల్ కేక్స్), పచ్చి గడ్డి వంటి వాటి ధరలు గణనీయంగా పెరిగాయని తెలిపింది. కొన్ని దాణా పదార్థాల ధరలు ఏడాది వ్యవధిలో దాదాపు 25 శాతం వరకు పెరిగినట్లు అసోసియేషన్ పేర్కొంది. పశువుల నిర్వహణ, రవాణా తదితర ఖర్చులు కూడా పెరగడంతో పాత ధరలకు పాలు విక్రయించడం కష్టంగా మారిందని తెలిపింది.

**పండుగల వేళ మరింత భారం**

సెప్టెంబర్‌లో గణేశ్ చతుర్థి సహా పండుగల సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ధరల పెంపు రావడం గమనార్హం. ఈ సమయంలో పాలు, పెరుగు, స్వీట్లు, లస్సీ, ఇతర పాల ఉత్పత్తులకు డిమాండ్ సాధారణంగా పెరుగుతుంది. దీంతో



పాలు మాత్రమే కాకుండా పాల ఆధారిత ఆహార పదార్థాల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

# డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసం.. జింబాబ్వేపై సౌతాఫ్రికా ఘన విజయం

పసికూన నమీబియా ఇచ్చిన షాక్ నుంచి తేరుకున్న సౌతాఫ్రికా టీ20 ట్రై సిరీస్‌లో బోణీ కొట్టింది. శనివారం విండ్‌హోక్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. జింబాబ్వే విధించిన 145 పరుగుల టార్గెట్‌ను సఫారీలు 13.4 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. డెవాల్డ్ బ్రెవిస్ (32 బంతుల్లో 75 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసం సృష్టించి ఒంటిచేత్తో జట్టుకు విజయాన్ని అందించాడు. ఓపెనర్లు ప్రిటోరియస్ (22), జోర్డాన్ హెర్మన్ (20) పర్వాలేదనిపించారు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఎవన్స్, బ్లెసింగ్ ముజరబానీ, నైమురి తలా ఒక వికెట్ పడగొట్టారు. అంతకముందు జింబాబ్వే 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (34) టాప్ స్కోరర్ కాగా, మరుమనీ (13 బంతుల్లో 30, ఒక ఫోర్, మూడు సిక్సర్లు) ఆఖర్లో మెరవడంతో జింబాబ్వే గౌరవప్రదమైన స్కోరును సాధించింది. సౌతాఫ్రికా బౌలర్లలో డాన్ జాసెన్ 3 వికెట్లు తీయగా, సుబ్రయెన్ 2 వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో సౌతాఫ్రికా సిరీస్‌లో బోణీ కొట్టగా, తర్వాతి మ్యాచ్ సోమవారం జింబాబ్వే, నమీబియా మధ్య జరగనుంది.





## స్పోర్ట్స్

### టీమిండియాకు గుడ్ న్యూస్.. యార్కర్ల కింగ్ వచ్చేస్తున్నాడు!





అఫ్గానిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు గుడ్ న్యూస్ అందింది. జింబాబ్వే పర్యటనలో గాయపడ్డ యువ ఫాస్ట్ బౌలర్, యార్కర్ల కింగ్ ప్రిన్స్ యాదవ్.. తిరిగి పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. ఆజ్ తక్ కథనం ప్రకారం.. ప్రిన్స్ యాదవ్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ఫిట్‌నెస్ పరీక్షలను క్లియర్ చేసినట్లు సమాచారం. తద్వారా అఫ్గాన్‌తో సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ప్రిన్స్ అందుబాటులో ఉండనున్నాడు. సెప్టెంబర్ 13 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

ప్రిన్స్‌కు ఏమైందంటే?

హరారే వేదికగా జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో బౌలింగ్ చేస్తుండగా ప్రిన్స్ యాదవ్ తొడ కండరాలు పట్టేశాయి. దీంతో 2.2 ఓవర్లు బౌలింగ్ చేసి ఆట మధ్యలోనే మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత మూడో టీ20కు అతడు దూరమయ్యాడు. అనంతరం ఈ ఢిల్లీ పేసర్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌లో చేరి తన ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడు. కాగా ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. దీంతో భారత సీనియర్ జట్టు సెలక్టర్ల నుంచి అతడికి పిలుపువచ్చింది. తనకు లభించిన అవకాశాన్ని ప్రిన్స్ రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. ఇప్పటివరకు భారత తరపున 3 వన్డేలు, 6 టీ20లు ఆడిన ప్రిన్స్ యాదవ్.. మొత్తంగా 13 వికెట్లు పడగొట్టాడు.ఇప్పుడు ఈ రైట్ ఆర్మ్ పేసర్ అఫ్గానిస్తాన్‌పై సత్తాచాటేందుకు సిద్ధమవుతున్నాడు.

# వైభవ్ సూర్యవంశీకి నో ఛాన్స్.. టీమిండియా నుంచి ఆ ఇద్దరికే చోటు!

టీమిండియా మాజీ వికెట్ కీపర్ బ్యాటర్ దినేష్ కార్తీక్ ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లో టాప్ 5 ఆల్-ఫార్మాట్ ప్లేయర్లను ఎంచుకున్నాడు. ఈ జాబితాలో భారత టెస్టు, వన్డే కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌కు అగ్రస్థానం దక్కింది. ఆ తర్వాత రెండో స్థానంలో ఆసీస్ స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు కార్తీక్ ఛాన్స్ ఇచ్చాడు. మూడు, నాలుగు స్థానాల్లో హ్యారీ బ్రూక్(ఇంగ్లండ్), యశస్వి జైశ్వాల్(భారత్)కు చోటు దక్కింది. చివరగా ఐదో స్థానంలో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్రకు డీకే అవకాశమిచ్చాడు. కాగా టాప్ ప్లేస్‌లో ఉన్న శుబ్‌మన్ గిల్ గత కొంత కాలంగా వన్డే, టెస్టుల్లోనూ నిలకడగా రాణిస్తున్నాడు. భారత టీ20 జట్టుకు అతడు దూరంగా ఉన్నప్పటికి ఐపీఎల్ వంటి ఫ్రాంచైజీ లీగ్స్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ కారణంగానే గిల్‌ను ఆల్‌ఫార్మాట్ ప్లేయర్‌గా కార్తీక్ ఎంపిక చేశాడు. ట్రావిస్ హెడ్ కూడా మూడు ఫార్మాట్లలోనూ ఆసీస్‌కు కీలక ప్లేయర్‌గా మారాడు. తన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసే సత్తా అతడిది. ఇక ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్ హ్యారీ బ్రూక్ కూడా వన్డే, టీ20లతో పాటు టెస్టుల్లో కూడా మ్యాచ్ విన్నింగ్ నాక్స్ ఆడుతున్నాడు. ప్రస్తుతం పాక్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లోనూ దుమ్ములేపుతున్నాడు. అయితే యశస్వి జైశ్వాల్, రచిన్ రవీంద్రలు మాత్రం గత కొంతకాలంగా తమస్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నారు. అయినప్పటికి డికే వారికి బెస్ట్ ఆల్ ఫార్మాట్ ప్లేయర్ల జాబితాలో అవకాశమిచ్చాడు. కాగా ఈ లిస్ట్‌లో భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు ఇచ్చి ఉంటే బాగుండేది అని క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయ పడుతున్నారు. ఎందుకంటే 15 ఏళ్ల వైభవ్ ఇప్పటికే టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్లలో తన సత్తాను నిరూపించుకున్నాడు. అయితే వైభవ్ ఇంకా భారత జట్టు తరపున టెస్టు, వన్డే డెబ్యూ చేయనుందున కార్తీక్ ఈ లిస్ట్‌లో చోటు ఇవ్వలేదు.



# కింగ్ 100 గ్లింప్స్ విడుదల.. పవర్ ఫుల్ డైలాగ్‌తో హీరో పరిచయం




అక్కినేని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాగార్జున కెరీర్‌లోని ప్రతిష్టాత్మక 100వ సినిమా సందడి మొదలైంది. 'కింగ్ 100'గా ప్రచారంలో ఉన్న ఈ ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన టైటిల్‌ని గ్లింప్స్ ద్వారా రివీల్ చేశారు. సినిమా టైటిల్‌ని 'కింగ్ 100' అని పెట్టడం గమనార్హం. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని ఫ్యామిలీ నిర్మాణంలో తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. నేడు నాగార్జున పుట్టిన రోజు కావడంతో ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ని రిలీజ్ చేసారు. మనుషుల్లో రెండు రకాలు.. ఒకటి డబ్బున్న వాళ్లు, మరొకటి డబ్బు లేని వాళ్లు అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో నాగార్జునని పరిచయం చేశారు. గ్లింప్స్ చూస్తుంటే డబ్బు లేని ఓ పేదవాడు కసిగా ఎదిగి, మోసాలు చేస్తూ బాగా సంపాదించి కింగ్ స్థాయికి ఎలా ఎదిగాడు అనేది చిత్రంలో చాలా ఇంట్రెస్టింగ్‌గా చూపించనున్నట్టు అర్థమవుతుంది. మరోవైపు చిత్రంలో ఫాదర్ ఎమోషన్ కూడా ఉండబోతుంది అని, నాగార్జున ఇందులో ఫ్లాష్ బ్యాక్ లో యంగ్ వర్షన్ లో కూడా కనిపించబోతున్నట్టు అర్థమవుతుంది. చిన్న గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తిని రేపుతోంది. కేవలం కొద్ది సెకన్ల వీడియోతోనే చిత్రంపై భారీ హైప్‌ను క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న అంశం టబు ఎంట్రీ. గతంలో నాగార్జున, టబు కలిసి నటించిన 'నిన్నే పెళ్లాడుతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి సినిమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈ హిట్ జోడీ మళ్లీ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో టబు పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, కథను మలుపు తిప్పే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ఆమె కనిపించనున్నారని సమాచారం. దీంతో నాగ్–టబు కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. 'నితమ్ ఒరు వానమ్' చిత్రంతో దర్శకుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రా కార్తీక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలకు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు సమాన ప్రాధాన్యం ఇస్తూ నాగార్జున 100వ సినిమాను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. గ్లింప్స్‌ను బట్టి చూస్తే, దర్శకుడు ఈసారి ఫీల్‌గుడ్ కథకు భిన్నంగా మిస్టరీ, యాక్షన్ అంశాలతో కూడిన కథను ఎంచుకున్నట్లు అంచనా వేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీని డిసెంబర్ 24న విడుదల చేయనున్నట్లు గ్లింప్స్ తో తెలియజేశారు.



# ఓటీటీలోకి మలయాళ క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్.. ఇదేం ట్విస్టులు సామి!



ప్రేక్షకులందు సినిమా ప్రేక్షకులు వేరయా...అది ఆటైనా, పాటైనా ...వేడుకేదైనా, వేదికేదైనా ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా కార్యక్రమం రూపుదిద్దుకుంటే మాత్రం చాలు ఆ కార్యక్రమం విజయవంతమైనట్లే. కాని సినిమా ప్రేక్షకులు మాత్రం వీటన్నిటికీ విభిన్నం. విషయాన్ని సూటిగా చెబితే సినీ ప్రేక్షకులు అలరించరు. అదే విషయానికి కాస్త మసాలా దట్టించి చెప్పాలనుకున్న విషయాన్ని వినూత్నంగా చివరాఖరిలో చెబితేనే సినిమా అలరిస్తుంది. మరీ ముఖ్యంగా ఇప్పటితరం వైవిధ్యానికి పెద్ద పీట వేస్తోంది.ఆ నేపథ్యంలో వచ్చిన సినిమా ఉయిర్. ప్రముఖ ఓటీటీ సంస్థ జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇదో క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ఇది మళయాళ సినిమా అయినా హాట్ స్టార్ లో తెలుగులోనూ లభ్యమవుతోంది. ప్రముఖ మళయాళ రచయితలు షాజీ, నిఖిల్ రాసిన కథకు పద్మకుమార్ ప్రాణం పోసిన సినిమానే ఉయిర్. ఈ సినిమా ప్రారంభం నుండి శుభం కార్డు వరకు ప్రేక్షకుడిలో ఆమితాసక్తిని రేకెత్తిస్తూ ఆఖరి సన్నివేశం వరకూ ఉత్కంఠ రేపుతుంది. అంతలా ఈ సినిమా కథలో ఏముందో ఓ సారి చూద్దాం. కేరళలోని కన్నూర్ సమీప ప్రాంతంలో ఉన్న ఓ పాడుబడిన బావిలో కుళ్ళిపోయిన స్థితిలో ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం బయటపడటంతో కథ ప్రారంభమవుతుంది. కొత్తగా విధుల్లో చేరిన సబ్‌ఇన్‌స్పెక్టర్ అజీబ్‌కు ఈ కేసు దర్యాప్తు బాధ్యత అప్పగిస్తారు. సీనియర్ పోలీస్ ఆఫీసర్ జాయ్ పర్యవేక్షణలో అజీబ్ తన మొదటి పెద్ద కేసుగా దీన్ని తీసుకుంటాడు. ప్రారంభంలో ఎలాంటి క్లూస్ దొరకకపోయినా, ఆ శవం వేసుకోనున్న బట్టలు, చేతి గాజుల ఆధారంగా ఆ మహిళ కర్ణాటక సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చిన వలస కార్మికురాలు 'శోభ' అని గుర్తిస్తారు.విచారణ ముందుకెళ్ళేకొద్దీ ఇది సాధారణ హత్య కాదని దీని వెనుక పెద్ద మోసపూరిత కుట్ర దాగుందని అజీబ్ కు అర్థమవుతుంది. శోభ హత్య సమయంలో తప్పిపోయిన శోభ పిల్లల గురించి అజీబ్ ఆరా తీస్తుంటాడు. మరో వైపు అజీబ్‌కు చిన్నతనంలోనే తన సొంత చెల్లెలు తప్పిపోయిన చేదు జ్ఞాపకం నిరంతరం వెంటాడుతూ ఉంటుంది. దానికి ఈ హత్యకు ఓ లింకు కూడా ఉంటుంది. మరి శోభను హత్య చేసిన అసలు నేరస్థుడిని అలాగే శోభ పిల్లలను అజీబ్ వెతికి పట్టుకుంటాడా లేదా అన్నది మాత్రం ఉయిర్ సినిమాలోనే చూడాలి. ఈ సినిమా స్క్రీన్ ప్లే మాత్రం ఊహకందని రీతిలో పరిగెడుతుంది. మస్ట్ వాచ్ థ్రిల్లర్ ఫర్ ది వీకెండ్.

# ఆగని 'ఇరుముడి' జోరు.. ఇప్పటివరకు కలెక్షన్స్ ఎంతంటే?

చీకటి తర్వాత వెలుగు రావడం ఎంత సహజమో.. వరుస పరాజయాల తర్వాత ఓ విజయం పలకరించడం కూడా అంతే సహజమని మరోసారి నిరూపించాడు మాస్ మహారాజా రవితేజ. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న ఈ హీరోకు ఎట్టకేలకు 'ఇరుముడి'తో హిట్ దొరికింది. అది కూడా మాములు హిట్ కాదు.. బ్లాక్ బస్టర్.సినిమా రిలీజై వారం రోజులు గడిచినా ఇప్పటికే ప్రేక్షకులు ఈ సినిమా కోసం థియేటర్స్‌కి పోటెత్తున్నారు. దీంతో కలెక్షన్స్ కూడా భారీగా పెరిగిపోతున్నాయి. సినిమా రిలీజ్ అయిన నాలుగు రోజుల్లో ఏకంగా రూ. 100 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఇప్పుడు రూ.150 కోట్ల క్లబ్‌లో చేరింది. ఇప్పటి వరకు ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ. 150 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

**అప్పుడెప్పుడో రూ. 100 కోట్లు..**

రవితేజ ఖాతాలో రూ. 100 కోట్ల వసూళ్ల సినిమా పడి చాలా కాలమైంది. 2022లో వచ్చిన ధమాకా ఒక్కటే సెంచరీ కొట్టింది. ఆ తర్వాత చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద దారుణంగా బోల్తా పడ్డాయి. ఈ నాలుగేళ్లలో ఆయన 6 సినిమాలు చేస్తే.. వాటిలో ఏ ఒక్కటి కూడా హిట్ టాక్‌ని సంపాదించుకోలేదు. కొన్ని సినిమాలు అయితే కనీసం రూ. 10 కోట్ల వసూళ్లను రాబట్టలేదు. చాలా కాలం తర్వాత ఇప్పుడు ఇరుముడితో హిట్ కొట్టి.. పాత లెక్కలన్నీ సరిచేశాడు. మరి ఇకపై ఈ మాస్ మహారాజ సినీ జర్నీ ఎలా ఉంటుందో చూడాలి.




# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'లో అదిరిపోయే సర్‌ప్రైజ్.. ఆ పాటని రీమిక్స్!

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. చాలా కాలం తర్వాత ఈ ఇద్దరూ కలిసి చేస్తున్న సినిమా కావడంతో వెంకీ అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు కూడా ఈ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ముందుగా అనుకున్న సమయానికి విడుదల కావాల్సిన ఈ చిత్రం కొన్ని అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం మేకర్స్ సినిమాను అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే, తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెంకటేష్ కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'కూలీ నెం.1' చిత్రంలోని సూపర్ హిట్ పాట 'దండాలయ్య ఉండ్రాలయ్య'ను 'ఆదర్శ కుటుంబం' కోసం కొత్తగా రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. 'కూలీ నెం.1' సినిమాలో వెంకటేష్‌పై చిత్రీకరించిన 'దండాలయ్య ఉండ్రాలయ్య' పాట ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా వినాయక చవితి సమయంలో గణేష్ మండపాల వద్ద ఈ పాట వినిపిస్తూనే ఉంటుంది. తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న ఈ పాటకు ఇప్పటికీ ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఇప్పుడు అదే చార్ట్‌బస్టర్ పాటను 'ఆదర్శ కుటుంబం' కోసం రీమిక్స్ చేయనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. త్రివిక్రమ్ తనదైన శైలిలో ఈ పాటను ఎలా ప్రెజెంట్ చేస్తారు? అసలు కథలో ఈ పాటను ఏ సందర్భంలో ఉపయోగించబోతున్నారు? అనే అంశాలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. పాత పాటలోని మ్యాజిక్‌ను అలాగే ఉంచుతూ, కొత్త తరం ప్రేక్షకులను ఆకట్టుకునేలా సరికొత్త మ్యూజిక్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ రీమిక్స్‌ను రూపొందించే అవకాశం ఉందని టాక్. ముఖ్యంగా వెంకటేష్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ సాంగ్ వస్తే థియేటర్లలో మంచి సందడి నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో వెంకటేష్ సరసన అందాల భామ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. వెంకటేష్‌తో ఆమె కాంబినేషన్ ప్రేక్షకులకు కొత్తగా ఉండబోతోంది. ఇప్పటికే పలు చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీనిధి.. ఈ సినిమాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ మార్క్ కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్స్‌కు శ్రీనిధి పాత్ర ఎలా తోడ్పడుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# కీర్తి సురేష్‌తో కలిసి నాని మాస్ స్టెప్పులు

## 'యెష నాగుల కట్ట మీద' లిరికల్ వీడియో సాంగ్ రిలీజ్




నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'ది ప్యారడైజ్' నుంచి మేకర్స్ మరో అదిరిపోయే మాస్ అప్‌డేట్ ఇచ్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి "యెష నాగుల కట్ట మీద.. యేసె ఉయ్యాల" సాంగ్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా లిరికల్ వీడియోను వదిలింది. పూర్తి లిరికల్ వీడియో సాంగ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అచ్చమైన తెలంగాణ జానపద బాణీలో సాగే ఈ పాటలో కీర్తి సురేష్ స్పెషల్ అప్పీరెన్స్ ఇచ్చి నానితో కలిసి ఊరమాస్ స్టెప్పులతో అదరగొట్టారు. కాసర్ల శ్యామ్ అందించిన సాహిత్యం ఈ పాటకు మరింత ఊపునివ్వగా, జంగి రెడ్డి, ప్రభా తమ శక్తివంతమైన గొంతుతో పాడి ప్రాణం పోశారు. ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఈ సాంగ్ ద్వారా అంచనాలు మరింత తారాస్థాయికి చేరాయి. సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967